## పులాజీ బాబా జన్మదినోత్సవ వేడుకలు...



**శెనార్తి మీడియా, తలమడుగు:**

తలమడుగు కేంద్రంలోని పరమాంస సద్గురు శ్రీ పులాజి బాబా ధ్యాన కేంద్రంలో శనివారం సద్గురు శ్రీ పులాజి బాబా 101 వ జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తల మడుగు పులాజి బాబా ధ్యాన కేంద్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ బాబా చూపిన ధ్యాన మార్గంలో నడుచుకోవాలని కోరారు నేటి జీవితంలో మనిషికి మనశ్శాంతి లేక వివిధ వ్యాధులతో సతమ తమౌతూ ఆర్థికంగా నష్టపోతున్నారు అన్నారు ప్రతిరోజు ప్రతి ఒక్క రూ వారి వయసును బట్టి ధ్యానం చేస్తే మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అన్నారు అనంతరం శ్రీ పులాజి బాబా చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్యానం చేపట్టారు ఇందులో ఆలయ కమిటీ అధ్య క్షులు కాటిపల్లి సురేష్ రెడ్డి ఉపాధ్యక్షులు నీలగిరి అశోక్ ప్రధాన కార్య దర్శి సునీత రెడ్డి రాధమ్మ భోజమ్మ అనిత నారాయణ కేశవ్ పోచ్చన్న పాల్గొన్నారు.



## పందులను నివారించాలని గ్రామ పంచాయతీ ఎదుట నిరసన



**శెనార్తి మీడియా, బెజ్జంకి:** బెజ్జంకి మండల కేంద్రంలో పంది అడ్డు పడి ద్విచక్రవాహనంపై నుండి క్రింద పడి ప్రాణాలు కోల్పోయిన ముత్తన్నపేట్ గ్రామానికి చెందిన బొర్ర పరశురాం మృతికి నిరసనగా, బెజ్జంకి గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట స్వేరోస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మృతుని కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇద్దరు చిన్నారులకు పూర్తి విద్యను ప్రభుత్వ ఖర్చులతో కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నెట్‌వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్ర సురేష్ కుమార్, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి చింతకింది పరశురాం, మండల అధ్యక్షులు వడ్లూరి పరశురాం, దళిత శక్తి ప్రోగ్రామ్ నాయకులు లింగాల సురేష్, జేరిపో తుల రవి, ముత్తన్నపేట్, బెజ్జంకి గ్రామస్తులు పాల్గొన్నారు

## ఓటరు జాబితా పై అవగాహన



**శెనార్తి మీడియా,శంకరపట్నం :**

ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాల యంలో శనివారం రాజకీయ పార్టీ సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ వారీగా, వార్డు వారీగా విడుదల చేసిన ఓటర్ జాబితా పై పార్టీ ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంబంధిత రాజకీయ పార్టీలకు ఆహ్వానం అందజేసి, జాబితా పై అభ్యంతరాలు ఉంటే గ్రామపంచాయతీ లేదా మండల పరిషత్ కార్యాలయానికి సమర్పించవచ్చని తెలిపారు. పార్టీ ప్రతినిధుల సూచనలు, సలహాలను స్వీకరించారు. అభ్యంతరాలను పరిశీలించి సవరణలు పూర్తి చేసిన అనంతరం, సెప్టెంబర్ 2న గ్రామపంచాయతీ వారీగా, వార్డు వారీగా తుది ఓటర్ జాబితాను ప్రకటించనున్నట్లు ఎంపిడివో కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి రసమయి పరామర్శ

**శెనార్తి మీడియా, గన్నేరువరం :**

గన్నేరువరం మండల కేంద్ర పరిధిలోని గోపాలపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చేన్నాల నాగేష్ తల్లి మృతి చెందగా, వారి కుటుంబాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పరామర్శించారు. మృతికి సంతాపం తెలుపుతూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన రసమయి బాలకిషన్, ఎల్లప్పుడూ తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రసమయి బాలకిషన్ వెంట పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, మాజీ జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి,గునుకుల కొండాపూర్ మాజీ ఎంపీటీసీ గుడెల్లి ఆంజనేయులుతిమ్మాపూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్, మాజీ సర్పంచ్ బోయిని కొమురయ్య, తదితరులు ఉన్నారు.

# పబ్లిక్ టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచాలి

- **కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాలు**

**శెనార్తి మీడియా, కరీంనగర్:**



కరీంనగర్ నగరంలో పబ్లిక్ టాయిలెట్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ శనివారం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శాతవాహన యూనివర్సిటీ రోడ్డులోని ప్రజా మరుగుదొడ్డి, నైట్ ఫుడ్ కోర్టును సందర్శించి పరిశీలించిన కమిషనర్ అనంతరం 38, 39వ వార్డు కార్యాలయాలను పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి సంబంధిత అధికారులను దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచి దుర్వాసన రాకుండా చూడాలని సూచించారు. నీటి సరఫరా నిరంతరంగా కొనసాగాలని, మరుగుదొడ్లు వాడే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహణ చేయాలని తెలిపారు. నైట్ ఫుడ్ కోర్టు పరిసర ప్రాంతం పూర్తిగా పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య సిబ్బంది చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త డబ్బాలను ఏర్పాటు చేయాలని, అపరిశుభ్రత కనిపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మాయిల రక్షణకు మోడల్ స్కూల్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ సెల్

- **విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి నిరంతర మార్గదర్శనం**

**శెనార్తి మీడియా, శంకరపట్నం:**




స్థానిక మోడల్ స్కూల్‌లో అమ్మాయిల భద్రత కోసం ప్రత్యేక కౌన్సిలింగ్ సెల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో "కౌన్సిలింగ్ ఫర్ గర్ల్స్ సేఫ్టీ" కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె. ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థినుల భద్రత, వ్యక్తిగత సమస్యలు, మానసిక ధైర్యం, సామాజిక అవగాహన అంశాలపై నిరంతర కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ సెల్ బాధ్యులుగా నాగమణి, ఆర్. రజిత, సంధ్యలను నియమించినట్టు ప్రకటించారు. విద్యార్థినులను మూడు విభాగాలుగా విభజించి సలహా, అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థినులు ఒక విభాగంగా, 10వ, 9వ తరగతి విద్యార్థినులు రెండవ విభాగంగా, 6వ నుండి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులు మూడవ విభాగంగా గుర్తించారు. ప్రతి విభాగానికి మహిళా ఉపాధ్యాయులు అనిత, రజని, జ్యోతి, స్వప్న కౌన్సిలర్లుగా మార్గదర్శనం అందించారు. ఈ సమావేశంలో విద్యార్థినులు తమ సమస్యలను స్వేచ్ఛగా వెల్లడించగా, ఉపాధ్యాయులు వాటి పరిష్కార మార్గాలను సూచించారు. వ్యక్తిగత భద్రత, సైబర్ సేఫ్టీ, స్నేహితుల వేధింపుల నివారణ, ఆత్మవిశ్వాసం పెంపు, సహచరుల మధ్య సౌహార్దత వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చ సాగింది. కౌన్సిలింగ్ సెల్ బాధ్యులు విద్యార్థినులకు ఎలాంటి సమస్య వచ్చినా భయపడకుండా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. అమ్మాయిల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించి, పాఠశాల స్థాయిలో ప్రారంభమయ్యే ఈ అవగాహన సమాజంలో మార్పులు తీసుకువస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.




# కేశవపట్నం బస్టాండ్ బురదమయం

- **వర్షంతో ప్రయాణికులకు ఇబ్బందులు**

**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

కేశవపట్నం బస్టాండ్ ప్రాంగణం వర్షం కారణంగా బురదమయంగా మారింది. బస్టాండ్‌లో ఎక్కడ చూసినా నీరు నిల్వ ఉండటంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వాహనాలు రాకపోకలకు ఆటంకం కలుగుతున్నదే కాకుండా, బురదలో నడవడం కష్టసాధ్యమవుతోంది. బస్టాండ్‌లోకి వచ్చే వారు, బస్సులు ఎక్కే వారు మడుగుల్లో నడవాల్సి వస్తోంది. స్థానికులు మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంగణం ఎప్పటికప్పుడు ఇలాగే బురదగా మారుతోందని, దీనిపై అధికారులు శాశ్వత పరిష్కారం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం తక్షణమే రోడ్లను పునరుద్ధరించి, డ్రైనేజీ నిర్మించాలని కోరుతున్నారు.

# రెస్టారెంట్లు, బేకరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

- **అపరిశుభ్రత, ఎక్స్‌పైర్డ్ ఐటమ్స్ స్వాధీనం**

**శెనార్తి మీడియా, కరీంనగర్:**








ఆహార భద్రతా విభాగం అధికారులు నగరంలోని రెస్టారెంట్లు, బేకరీలు, స్నాక్స్ తయారీ కేంద్రాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పలు అనుమానాస్పద అంశాలు బయటపడ్డాయి.

**నారాయణి బేకరి, ముకరంపుర:**

కేక్ తయారీ సమయంలో న్యూస్ పేపర్‌ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. దీనికి బదులుగా బటర్ పేపర్ వాడాలని సూచించారు. కేక్ తయారీలో వాడిన ఎక్స్‌పైర్డ్ ఫుడ్ కలర్ బాటిల్స్, బాదం మిల్క్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని పారవేశారు. తయారు చేసిన కేక్స్‌పై లేబులింగ్ సరిగా లేకపోవడంతో తయారీ, గడువు తేదీలను స్పష్టంగా ముద్రించాలని ఆదేశించారు.

**టర్నింగ్ పాయింట్ స్వగృహ హోమ్ ఫుడ్స్.**

కిచెన్ పూర్తిగా అపరిశుభ్రంగా ఉండటం, దుర్వాసన రావడం గుర్తించారు. ఆయిల్ క్వాలిటీని పరీక్షించగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 5 లీటర్ల ఆయిల్‌ను పారవేశారు. సిబ్బంది ఆహార భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని అధికారులు తేల్చారు.

**కల్పన బేకరి అండ్ స్వీట్ హౌస్, మార్కెట్ రోడ్**

కిచెన్‌లో ఎక్స్‌పైర్డ్ ఫుడ్ కలర్స్, వనస్పతి పాకెట్లు, కేక్ చాక్లెట్స్, వర్మిసెల్లి ప్యాకెట్లు వంటి వస్తువులు స్వాధీనం చేసి పారవేశారు. స్వీట్స్‌ను సరిగా నిల్వ చేయకపోవడం, కేక్స్, స్నాక్స్‌పై తయారీ, గడువు తేదీలను ముద్రించకపోవడం గుర్తించారు. అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్న ఈ ఫుడ్ వ్యాపారాలకు నోటీసులు జారీ చేశారు. నిబంధనలు పాటించకపోతే జరిమానాలు విధించడంతో పాటు అజుడికేషన్ ఫైలింగ్ కూడా చేస్తామని అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో ఖలీల్ (అసిస్టెంట్ ఫుడ్



## షాలిని హాస్పిటల్‌లో విఘ్నేశ్వరుడికి పూజలు

**శెనార్తి మీడియా, కరీంనగర్:** కరీంనగర్‌లోని షాలిని హాస్పిటల్‌లో డాక్టర్ షాలిని ఆధ్వర్యంలో వినాయక పూజను ఘనంగా నిర్వహించారు. గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా హాస్పిటల్ ప్రాంగణంలో వినాయకుడి విగ్రహా న్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమం లో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఆదిలాబాద్ లో భారీ వినాయకుడు

- **దర్శించుకున్న కలెక్టర్,ఎస్పీ..**
- **కళాకారుడు ఊరే గణేష్ కు సన్మానం..**

**శెనార్తి మీడియా,ఆదిలాబాద్:**

ఖైరతాబాద్ గణేష్ తరహాలో ఆదిలాబాద్ లోని కుమార్ జనతా గణేష్ మండల్ నిర్వాహకులు ఈ ఏడాది 54 అడుగుల భారీ వినాయకుడిని ఊరే గణేష్ శిల్పి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించారు.గత 20 ఏళ్లుగా ఈ మండలివారు స్థానిక కుమారపేటలోని ఓ బావి మీద వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారు.దీంతో ఆ ప్రాంతాన్ని 'నూతి మీద గణేష్' అని కూడా పిలుస్తారు.ఈ భారీ విగ్రహాన్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.కాగా ఈ విగ్రహాన్ని కలెక్టర్ రాజర్షి షా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అదేవిధంగా ఎస్పీ అఖిల్ మహాజన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మండప నిర్వాహకులు కలెక్టర్,ఎస్పీలను సత్కరించారు.అదేవిధంగా విగ్రహ శిల్పి కళాకారుడు ఊరే గణేష్ ను కలెక్టర్,ఎస్పీ లు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి,సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు ప్రమోద్ కుమార్ ఖత్రి,బాల శంకర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



